అభివృద్ధిని చూడండి.. సండ్రను గెలిపించండి

సత్తుపల్లి: 12వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు, తల్లాడ: ర్యాలీలో, సండ్ర, నాయకులు, కార్యకర్తలు సత్తుపల్లి రూరల్: కిష్టారంలో ప్రచారం చేస్తున్న మానవతారాయ్

సత్తుపల్లి, నవంబర్ 18: సత్తుపల్లి నియోజకవర్గంలో సండ్ర వెంకట వీరయ్య చేసిన అభివృద్ధిని చూసి ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సండ్ర సతీమణి మహాలక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టణంలో గడపగడపకూ తిరుగుతూ ప్రచారం చేశారు. నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందించడమే ఆయన లక్ష్యమన్నారు. అదేవిధంగా 12వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మచైర్మన్ వనమా వాసు, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, అంకమ రాజు, బెల్లంకొండ రాము, గజ్జల వీరేంద్ర, గజ్జల శ్రీను, రూత్ క్రిష్టియానా, పంతంగి సాంబశివరావు, అమరవరపు కృష్ణారావు, మేకల భవానీ, నర్సింహారావు పాల్గొన్నారు.

టేకులపల్లిలో సండ్ర తనయులు

పెనుబల్లి, నవంబర్18: మండలంలోని టేకులపల్లిలో సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరుతూ శనివారం ఆయన తనయులు భార్గవ్, తేజ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం కల్పించి కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీపై గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ లక్కినేని అలైఖ్య, పెనుబల్లి సర్పంచ్ తేజావత్ తావునాయక్, లక్కినేని వినీల్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వీఎం బంజరలో..

పెనుబల్లి, నవంబర్ 18: ఇప్పటి వరకు పార్టీలు వేరైనా

పెనుబల్లి: వీఎం బంజరలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సండ్ర అంటే అభిమానమని, మళ్లీ సండ్రకే ఓటు వేస్తామని టీడీపీ కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని వీఎం బంజరకు చెందిన టీడీపీ కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు డోర్ వీఎం బంజరలో టు డోర్ ప్రచారం చేశారు.

కిష్టారంలో..

సత్తుపల్లి రూరల్, నవంబర్ 18: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకుడు కోటూరి మానవతారాయ్ శనివారం మండలంలోని కిష్టారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అమలుచేయనున్న మ్యానిఫెస్టో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను ఇంటింటికి పంచుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నారని, అటువంటి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాలకుర్తి రాజు, జువ్వాజి అప్పారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామన్నపాలెంలో..

వేంసూరు, నవంబర్18: నిత్య కృషివలుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శనివారం మండలంలోని రామన్నపాలెం గ్రామంలో సండ్ర గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ఈ ఎన్నికలలో ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీడీసీ డైరెక్టర్, ఎంపీటీసీ పుచ్చకాయల శంకర్‌రెడ్డి, సర్పంచ్ షేక్ నాగుల్‌మీరా, సోషల్ మీడియా మండల కన్వీనర్ నూనె హరిబాబు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తుంబూరులో..

సత్తుపల్లి రూరల్, నవంబర్ 18: సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ శనివారం మండలంలోని తుంబూరులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సండ్ర చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంచుతూ వెంకటవీరయ్యకు అత్యధికంగా ఓట్లువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కూసంపూడి రామారావు, సొసైటీ చైర్మన్ చిలుకుర్తి కృష్ణమూర్తి, నాయకులు కొప్పుల అప్పారావు, మాదిరాజు బంగార్రావు శర్మ, నిమ్మగడ్డ కృష్ణమూర్తి, మోదుగు రాంబాబు, మోరంపూడి శ్రీనివాసరావు, మన్నేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, వేంసూరు: రామన్నపాలెంలో.. సత్తుపల్లి రూరల్: తుంబూరులో..

ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

సెల్ఫీ పాయింట్ వద్ద ఎంపీఐ వెంకటపుల్లయ్య

సత్తుపల్లి, నవంబర్ 18: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతిఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీఐ వెంకటపుల్లయ్య సూచించారు. పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేష్ పట్టణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కుపై అవగాహన కల్పించేలా సెల్ఫీ దిగాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైరా రిజర్వాయర్‌కు సాగర్ జలాలు

నీటి విడుదల పట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

ఫలించిన ఎంపీ నామా, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ కృషి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వైరా టౌన్, నవంబర్ 18: ముఖ్యమంత్రి కేసీఆర్ సాగర్ జలాలు విడుదల చేయించడం పట్ల స్థానిక బీఆర్ఎస్ నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద పంటలకు సరిపడా సాగునీరు అందడం లేదంటూ ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావుకు బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి మదన్‌లాల్ వివరించారు. ఎంపీ నామా ఇటీవల వైరా పర్యటనకు వచ్చిన సమయంలో మదన్‌లాల్ ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నీటిని విడుదల చేయించి పంటలను కాపాడాలని కోరారు. దీంతో ఇదే సమస్యను ఎంపీ నామా నాగేశ్వరరావు ఇటీవల సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి పాలేరు నుంచి ఒక టీఎంసీ సాగర్ జలాలను వైరా రిజర్వాయర్‌కు విడుదల చేయించారు. దీంతో పంటలకు నీరు అందనుంది. దీంతో వైరా ఆయకట్టుకు నీరు అందేలా కృషి చేసిన ఎంపీ నామాకు, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు స్థానిక రైతులు, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో వార్షిక తనిఖీ

బోనకల్లు, నవంబర్18: బోనకల్లు మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల పాఠశాలలో మండల నోడల్ అధికారి పుల్లయ్య శనివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. విద్యాబోధన, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలు, రికార్డులను సబ్జెక్టుల వారీగా పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతారామారావు, రమేశ్‌కుమార్, పుల్లారావు, శ్రీనివాసరావు, బేబి, కమలాకర్, నాగమహేశ్, నారాయణరావు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

చింతకాని, నవంబర్ 18: నాగులవంచ, తిర్లాపురం అడ్డరోడ్డు గ్రామాల వద్ద ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు ఎన్నికల నిబంధనలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఇరుముడి కార్యక్రమం

ప్రొద్దుటూరులో ఊరేగింపుగా వెళ్తున్న మాలధారులు

చింతకాని, నవంబర్ 18: మండలంలోని ప్రొద్దుటూరులో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. స్థానిక రామాలయంలో100మంది అయ్యప్ప స్వాములు పూజలు, భజనలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాలధారులకు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మాలధారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్‌లను సందర్శించిన ఆర్డీవో

పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో

తల్లాడ, నవంబర్ 18: మండలంలోని పలు పోలింగ్‌బూత్‌లను నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి, ఆర్డీవో అశోక్‌చక్రవర్తి శనివారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రతి బూత్‌లో ఓటర్లకు ఓటర్ స్లిప్‌లు అందజేయాలన్నారు. విద్యుత్, మంచినీరు, వికలాంగులకు ర్యాంపు సౌకర్యం కల్పించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, పీఆర్ డీఈ రాంబాబు, ఏఈ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో సంస్థ అభివృద్ధి సాధ్యం

ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ వెంకన్న

ప్రగతిచక్ర అవార్డులతో ఆర్టీసీ ఉద్యోగులు

సత్తుపల్లి టౌన్, నవంబర్ 18: ఉద్యోగులు సమష్టి కృషితోనే సమస్త అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆర్టీసీ అభివృద్ధికి డ్రైవర్లు, కండక్టర్లు కీలకమని ఖమ్మం రీజినల్ మేనేజర్ సీహెచ్ వెంకన్న అన్నారు. శనివారం సత్తుపల్లి డిపోలో ఏర్పాటు చేసిన రీజనల్ స్థాయిలో ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డులు అందజేసి మాట్లాడారు. ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించడం వల్ల అధిక ఆదాయం పొందడం సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం రీజియ్ పరిధిలోని ఏడు డిపోల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 10 మంది డ్రైవర్లు, ఏడుగురు కండక్టర్లు, ముగ్గురు ట్రిమ్మ డ్రైవర్లు, ఐదు ప్రైవేటు బస్సు డ్రైవర్లు, ముగ్గురు మెకానిక్‌లకు అవార్డులు అందించి శాలువాలు, నగదు పురస్కారాలతో సత్కరించారు. అదేవిధంగా ఉత్తమ బస్ స్టేషన్‌గా ఎంపికైన ఖమ్మం పాత బస్టాండ్ డిపో మేనేజర్‌ను ఆయన సన్మానించారు. ఉద్యోగులు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆదాయం తీసుకొచ్చేందుకు నిరంతరం కృషిచేయాలన్నారు. ప్రగతిచక్ర అవార్డులు పొందిన ఉద్యగులను స్ఫూర్తిగా తీసుకుని రాబోయే రోజుల్లో ఇతర ఉద్యోగులు కూడా అవార్డులు పొందేలా కృషిచేయాలన్నారు. త్వరలోనే కొత్తగూడెం బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ డిస్పెన్సరీని ఏర్పాటు చేస్తామని, మణుగూరు, భద్రాచలం డిపోల పరిధిలోని ఉద్యోగులు ఉపశమనం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రగతిచక్ర అవార్డులకు ఖమ్మం రీజియన్ పరిధిలో మొత్తం 25 మంది ఎంపిక కావడం సంతోషంగా ఉందని ముందు ఎక్కువ మంది అవార్డులు పొందేందుకు కృషిచేయాలని ఆయన కోరారు. సమావేశంలో సత్తుపల్లి, ఖమ్మం, భద్రాచలం, మణుగూరు డిపోమేనేజర్లు రాజ్యలక్ష్మి, శ్రీనివాసరావు, రామారావు, స్వామి, అసిస్టెంట్ మేనేజర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.